ANN తెలుగు

Follow: @ANNTELUGU

22-05-2025

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ | సంపుటి- 22 | సంచిక- 169 | పేజీలు-08 | వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI   REGISTERED NUMBER: APTEL/2003/09316   WWW.EPAPER.MAHAADAILY.COM



## రాజీవ్ సేవలు మరువలేం

**దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు**

భారత్‌ను బలమైన దేశంగా ఆయన నిలబెట్టారు

సెక్రటేరియట్ వద్ద ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి

పాకిస్థాన్‌కు ఇందిర బుద్ధిచెబితే, మోదీ వెనకడుగు వేశారు

గతంలో యుద్ధం జరిగినప్పుడు అమెరికా ఒత్తిళ్లు పట్టించుకోలేదు

రాహుల్‌ను విమర్శించడం వారి చేతకాని తనానికి నిదర్శనం

దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం

మోదీ సర్కార్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో

**టాప్ న్యూస్**


## వారం రోజులే టైమ్



- సునీతా రావుకు షోకాజ్ నోటీసు
- నోటీసులిచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు
- మహేశ్ కుమార్ గౌడ్‌పై చేసిన ఆరోపణలపై చర్యలు
- ఏడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని హైకమాండ్ ఆదేశం

02


## ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర



- బీజేపీతో కలిసి బీఆర్ఎస్ కసరత్తు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ
- వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసిన మళ్లీ ప్రజా ప్రభుత్వమే వచ్చేది
- కేసీఆర్ చట్టానికి అతీతులా.. విచారణకు హాజరవ్వాల్సిందే
- ఎంపీ మల్లు రవి

03

## వదిలిపెట్టే ప్రసక్తే లేదు



- ప్రతీ హామీని అమలు చేసేదాకా ఊరుకోం
- ప్రజా పాలన.. పర్సంటేజీల పాలనగా మారింది
- పాలన చేతకాక కమిషన్లు, నోటీసుల పేరుతో కుట్రలు
- నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



### కేన్స్ 2025లో మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ

ఎం4ఎం స్క్రీనింగ్, రెడ్ కార్పెట్‌పై దక్కిన గౌరవం

ప్రపంచ ప్రీమియర్‌తో చరిత్ర సృష్టించిన 'ఎం4ఎం'

తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత

మోహన్ వడ్లపట్ల, జో శర్మ రెడ్ కార్పెట్‌పై మెరిశారు

అభినందనలు తెలిపిన సినీ దిగ్గజాలు

వివరాలు 8లో

### మాస్టర్ మైండ్ నంబాల కేశవరావు

వరంగల్ ఆర్ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరాలు సూత్రధారిగా ఉన్నారు.



# దళపతి హతం




## మావోయిస్టు ఉద్యమానికి మహా దెబ్బ

దండకారణ్యంలో రక్తపుటేరులు.. ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సహా 28మంది మావోల హతం

భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

చంద్రబాబుపై దాడి సహా దేశంలోని అనేక ప్రధాన సంఘటనలకు సూత్రధారి

గణపతి తర్వాత మావోయిస్టు పార్టీ బాధ్యతలు తీసుకున్న నంబాల కేశవరావు

3 దశాబ్దాల చరిత్రలో ఇంత పెద్దనేతను మట్టుబెట్టడం ఫస్ట్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలయ్యాయి. పోలీసుల ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగుతోంది. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ డీఆర్జీ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి.


- మహా, హైదరాబాద్

వివరాలు 2లో

### నక్సలిజం నిర్మూలనలో మైలురాయి

- మావోయిస్టు జాతీయ ప్రధానకార్యదర్శి హతం
- మూడు దశాబ్దాల పోరాటంలో ఇంతపెద్ద నాయకుడిని మట్టుబెట్టడం ఫస్ట్
- అమిత్ షా సంచలన ట్వీట్

02



## ఛత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్ పై మండిపడ్డ సీపీఐ

**తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని డిమాండ్**

వివరాలు 2లో




## పెండింగ్ బిల్లులు క్లియర్!

- 9,900 బిల్లులు చెల్లించిన ప్రభుత్వం
- పంచాయతీలకు రూ.153 కోట్లు, ఎస్‌డీఎఫ్ పనులకు మరో రూ.85 కోట్లు విడుదల

వివరాలు 5లో

# అలర్ట్‌గా ఉండాలె

## ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి

వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండండి

లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తొద్దు

జిల్లాలో కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం

**హైదరాబాద్, మహా:** తెలంగాణ వర్షం దంచికొడుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో



### ముందస్తు ఋతుపవనాలు

- జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- అందుబాటులో ఎస్ డీఆర్ఎఫ్, ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు

03

# 5 లక్షల మందికి రాజీవ్ యువవికాసం

**యువతకు చేయూతనిచ్చేలా రేవంత్ సంకల్పం**

16.20 లక్షల మంది దరఖాస్తు.. జూన్ 2న శ్రీకారం.. రూ.2 వేల కోట్లు ఖర్చు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన పథకానికి శ్రీకారం చుడుతోంది. రాజీవ్ యువవికాసం పథకం' అమలులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కల్పించే లక్ష్యంతో మొదట 5లక్షల మందికి జూన్ 2న రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. ఇందుకు రూ.2 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. 3 నెలల్లో ఈ యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని రేవంత్ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేయాలని భావిస్తోంది. ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన మొదలవగా మే 25 నాటికి మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపిక



పూర్తిచేయనున్నారు. ఈ పథకం కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులు రాగా.. 5 లక్షల మందికి రూ.4 లక్షల యూనిట్లు మంజూరు చేయనున్నారు.

మిగతా 2లో

## ఎస్టీ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

**అందుకే ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది**

వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి

విద్యకు సీఎం రేవంత్ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు

ఇక నుంచి టీచర్లకు రెండు సార్లు ట్రైనింగ్

జూన్‌లో ఒక దఫా.. దసరా, సంక్రాంతి మధ్య మరో దఫా: మంత్రి సీతక్క

ఆదివాసీ భవన్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'మిక్స్ సక్సెస్ మీట్ 2025'

03






## నేటి నుంచే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా ఎంట్రీ
- మార్నింగ్ ఫస్టియర్, మధ్యాహ్నం సెకండియర్ విద్యార్థులకు ఎగ్జామ్

వివరాలు 2లో


## మంత్రి ఉత్తమ్‌కు తప్పిన ముప్పు

**అత్యవసర ల్యాండింగ్**

- ఇంజిన్‌లో సాంకేతిక లోపమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశం



వివరాలు 3లో



## ఛత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్ పై మండిపడ్డ సీపీఐ

**తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని డిమాండ్**

ఛత్తీస్ ఘడ్ లో సీపీఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో సహ మరో 27 మంది మావోయిస్టులను ఎన్ కౌంటర్ చేయడం పట్ల సీపీఐ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. శాంతి చర్చలకు సిద్ధమేనని మావోయిస్టులు ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఎన్ కౌంటర్లు చేయడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు, మేధావులు రచయితలు తక్షణమే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నప్పటికీ కేంద్రం మొండివైఖరి ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎలాంటి సమస్యకైనా చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చరిత్ర రుజువు చేస్తుందని కూనంనేని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగారు నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు.



## నేటి నుంచే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా ఎంట్రీ
- మార్నింగ్ ఫస్టియర్, మధ్యాహ్నం సెకండియర్ విద్యార్థులకు ఎగ్జామ్

మహా: నేటి నుంచే రాష్ట్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పరీక్షా కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్షలకు అనుమతిస్తారు. మార్చిలో నిర్వహించిన వార్షిక పరీక్షల్లోను ఐదు నిమిషాల సడలింపునిచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లోను ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్షకు అనుమతిస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి క్రిష్ణ ఆదిత్య తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తారు. నేడు ప్రారంభమైన పరీక్షలు.. ఈ నెల 29తో ముగుస్తాయి. ఈ సారి 4.2లక్షల విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. రాష్ట్రవ్యాప్తంగా 892 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బోర్డు కార్యదర్శి క్రిష్ణ ఆదిత్య తెలిపారు.

## 5 లక్షల మందికి రాజీవ్ యువవికాసం

**యువతకు చేయూతనిచ్చేలా రేవంత్ సంకల్పం**

16.20 లక్షల మంది దరఖాస్తు..
జూన్ 2న శ్రీకారం.. రూ.2 వేల కోట్లు ఖర్చు



(మొదటిపేజీ తరువాయి)

ఇక రూ.లక్ష లోపు రుణాల కోసం వచ్చిన దరఖాస్తులు తక్కువగా ఉన్నాయని, రూ.12 లక్షలు నుంచి రూ.24 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**అర్హులు.. అనర్హులు**

ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.24 లక్షల యూనిట్లు 20 వేలు మంజూరు చేస్తే ఇందులో 3.24 లక్షల మంది పోటీపడుతున్నారు. బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. కుటుంబంలో ఒక్కరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయనున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒకసారి సంక్షేమ కార్పొరేషన్ లబ్ధి పొందినవారు 5 ఏళ్లపాటు మరో రుణం పొందేందుకు అనర్హులే. డేటాబేస్‌తో దరఖాస్తులను పరిశీలించి అనర్హులను తొలగిస్తున్నారు.

## మాస్టర్ మైండ్ నంబాల కేశవరావు

వరంగల్ ఆర్ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరాలు సూత్రధారిగా ఉన్నారు.



# దళపతి హతం



ఫైల్

### మావోయిస్టు అగ్రనేత మృతి

ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగుతోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టు ముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా నంబాల కేశవరావు పనిచేశారు.

## మావోయిస్టు ఉద్యమానికి మహా దెబ్బ

దండకారణ్యంలో రక్తపుటేరులు.. ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సహా 28మంది మావోల హతం

భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

చంద్రబాబుపై దాడి సహా దేశంలోని అనేక ప్రధాన సంఘటనలకు సూత్రధారి

గణపతి తర్వాత మావోయిస్టు పార్టీ బాధ్యతలు తీసుకున్న నంబాల కేశవరావు

3 దశాబ్దాల చరిత్రలో ఇంత పెద్దనేతను మట్టుబెట్టడం ఫస్ట్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**హైదరాబాద్, మహా:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలయ్యాయి. పోలీసుల ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగుతోంది. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ డిఆర్జీ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్టు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## నక్సలిజం నిర్మూలనలో మైలురాయి

**మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి హతం**

మూడు దశాబ్దాల పోరాటంలో ఇంతపెద్ద నాయకుడిని మట్టుబెట్టడం ఫస్ట్
అమిత్ షా సంచలన ట్వీట్



**ఢిల్లీ, మహా:** సీపీఐ మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావుపై కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా సంచలన ట్వీట్ చేశారు. నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి విజయం. ఈరోజు, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో మన భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి. సీపీఐ మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజంపై భారత్ చేసిన మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నాయకుడిని మన దళాలు మట్టుబెట్టడం ఇదే మొదటిసారి. మావోయిస్టులను హతమార్చిన మన ధైర్యవంతులైన భద్రతా దళాలు , ఏజెన్సీలను అభినందిస్తున్నాను. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత 54 మంది నక్సలైట్లను అరెస్టు, 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని తెలియజేయడం సంతోషంగా ఉంది. మార్చి 31, 2026లోపు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది అంటూ అమిత్ షా ట్వీట్ చేశారు.

## ప్రభుత్వానికి సవాల్‌గా నంబాల

**మావోలకు పెద్ద దెబ్బ.. ఇదీ నేపథ్యం**


**హైదరాబాద్, మహా:** నంబాల కేశవరావు - మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
**పూర్తి పేరు:** నంబాల కేశవరావు
**మారు పేరు:** బసవరాజు / గంగన్న / అభయ్ (గుర్రిల్ల లోపల పేర్లు)
**జననం:** 1950 ప్రాంతంలో, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ విద్యాబ్యాసం: ఇంజినీరింగ్ చదువు పూర్తి చేసిన తరువాత విప్లవ మార్గం వైపు మొగ్గుచూపారు

**ప్రారంభ రాజకీయ జీవితం:**

నంబాల కేశవరావు విద్యార్థి దశలోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వామపక్ష భావజాలంతో ప్రభావితమై, అప్పటి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. ప్రజల సమస్యల కోసం సాగిన అనేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించారు.

**ఉద్యమ మార్గం & అండర్ గ్రౌండ్ జీవితం:**

ఆయన గత నాలుగు దశాబ్దాలుగా అండర్‌గ్రౌండ్‌లోనే జీవిస్తున్నట్లు భావించబడుతుంది. మావోయిస్టు పార్టీ కార్యాచరణలో కీలక నిర్ణయాలు తీసుకునే నేతగా



ఎదిగారు. పార్టీ తూర్పు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర అడవుల్లో ఆపరేషన్లను సమన్వయపరిచారు.

**సీపీఐ (మావోయిస్ట్) లో నాయకత్వ స్థానం:**

కోటేశ్వరరావు అలియాస్ గణపతి స్థానాన్ని వదిలిన తర్వాత, 2018లో కేశవరావు మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఆయన అగ్రస్థాయిలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పొలిట్ బ్యూరోలో కీలక నేత. ఆయన్ను "తీక్షణమైన వ్యూహకర్త", "ఆయుధాల వినియోగంలో మార్గదర్శకుడు"గా భావిస్తారు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు.

**ప్రభుత్వానికి సవాలుగా నంబాల**

నబాలపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా బహుమతి ప్రకటించాయి. కేశవరావు కోసం నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు విశేష నిఘా ఉంచి ఉన్నాయి. భద్రతా బలగాలతో పాటు ప్రజాపక్ష విప్లవవాదులతో వ్యవహరిస్తూ, పార్టీ అస్తిత్వాన్ని కొనసాగిస్తున్నారు. నంబాల కేశవరావు ఇటీవల మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పట్టిన సమయంలోనూ పార్టీని చైతన్యవంతంగా నిర్వహిస్తున్న నాయకుడిగా పేరు పొందారు.

## అలర్ట్‌గా ఉండాలె

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా వర్షానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు ముఖ్యమంత్రి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

**అన్ని శాఖలు అలర్ట్‌గా ఉండాలి..**

అన్ని విభాగాలకు సీఎం రేవంత్‌రెడ్డి రెయిన్ అలర్ట్ జారీ చేశారు. రుతుపవనాలు ముందుగా రాబోతున్నాయని, అన్ని శాఖలు అలర్ట్‌గా ఉండాలని సూచించారు. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. 2024లో కురిసిన భారీ వర్షాలకు ఎన్డీఆర్ఎఫ్ అందుబాటులో లేకపోవడంతో గోల్డెన్ అవర్ కోల్పోయామని చెప్పుకొచ్చారు. 2024 సెప్టెంబర్ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కావొద్దని ఆదేశించారు. ఎస్డీఆర్ఎఫ్, టీజీఎస్పీ బెటాలియన్ 12బృందాలు అందుబాటులో ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ మూడు బృందాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. రంగారెడ్డి, జీహెచ్ఎసీలో హైడ్రా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాల్లో కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు, సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సింగరేణిలో రెస్క్యూ టీమ్స్‌కు ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్, ఎస్డీఆర్ఎఫ్, డీఎఫ్‌వోతో కలెక్టర్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. రెయిన్ అలర్ట్ సర్క్యులర్‌ను అన్ని జిల్లా కలెక్టర్లకు, శాఖలకు డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పంపించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.



## వారం రోజులే టైమ్..

**సునీతా రావుకు షోకాజ్ నోటీసు**

నోటీసులిచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు
మహేశ్ కుమార్ గౌడ్‌పై చేసిన ఆరోపణలపై చర్యలు
ఏడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని హైకమాండ్ ఆదేశం

**మహా:** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుపై పార్టీ హైకమాండ్ సీరియస్ అయ్యింది. పార్టీ అధిష్టానం ఆమెకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకుంది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని, దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది.

**ఎమ్మెల్సీగా, పీసీసీ చీఫ్‌గా ఎలా ఉంటున్నారు..**

అయితే కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన దిగారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు, సహకరించడం లేదని, మరోవైపు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఏమో తనను టార్గెట్ చేస్తున్నారని సునీతారావు ఆరోపించారు. ముందుగా మహిళలు 30 మందికి పదవులు ఇస్తామన్నారని, కానీ ఇప్పుడు ఇద్దరితో సరిపెడుతున్నారని వ్యాఖ్యానించారు. తనపై ఎలాంటి చర్యలు తీసుకున్నా.. ఆ తర్వాత ఏం చేయాలో తనకు ఒక క్లారిటీ ఉందని ఆమె పేర్కొన్నారు. 'పదవుల విషయంలో సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ ఇద్దరూ కూడా స్పష్టత ఇవ్వట్లేదు. సీఎం రేవంత్‌ను అడిగితే పీసీసీని అడిగి పదవులు తీసుకోవాలని అంటున్నారు. పీసీసీని అడిగితేనేమో సీఎం రేవంత్‌తో మాట్లాడాలి, ఏ పదవి గురించి అయినా ఆయనను అడగాలి అంటున్నారు. మరి ఇక్కడ పదవులు మాకు ఎవరు ఇవ్వట్లేదో అర్థం కావట్లేదు. వీటిని సీఎం ఇస్తారా, పీసీసీ ఇస్తారా అనేది పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పాలి. అందుకోసమే ఆమెతో మాట్లాడే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాం' అని తెలిపారామే. పార్టీ పదవులు ఉంటే, ప్రభుత్వంలో ఉండవు. ప్రభుత్వంలో ఉంటే పార్టీలో పదవులు ఉండవన్న.. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్సీగా, పీసీసీ చీఫ్‌గా ఎలా ఉంటున్నారని కూడా ప్రశ్నించారు.



## ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

- బీజేపీతో కలిసి బీఆర్ఎస్ కసరత్తు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ
- వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసిన మళ్లీ ప్రజా ప్రభుత్వమే వచ్చేది
- కేసీఆర్ చట్టానికి అతీతులా.. విచారణకు హాజరవ్వాల్సిందే.. ఎంపీ మల్లు రవి

**మహా:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు జరుగుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారు.. కేసీఆర్ చట్టానికి అతీతులా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని కామెంట్స్ చేశారు. ముగ్గురు కలిసి ప్రజా ప్రభుత్వం మళ్ళీ రాకుండా కుట్ర చేస్తున్నారని, వీళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజా ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదని ఎంపీ మల్లు రవి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? అంటూ ప్రశ్నించారు. ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకి వెళ్ళారని, బీహార్‌లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? అంటూ నిలదీశారు. కేసీఆర్, హరీశ్ రావు, ఎంపీ ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందకపోవడానికి మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా?. విద్యుత్ కమిషన్ విషయంలో కేసీఆర్ తప్పు చేశారని, ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్‌కు సహకరించాలని వ్యాఖ్యలు చేశారు. నోటీసులు అందలేదన్న అబద్ధాలు చెప్పడం దాగుడు మూతల రాజకీయాలకు నిదర్శనమని ఎంపీ మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వదిలిపెట్టే ప్రసక్తే లేదు

## ప్రతీ హామీని అమలు చేసేదాకా ఊరుకోం

- ప్రజా పాలన.. పర్సంటేజీల పాలనగా మారింది
- పాలన చేతకాక కమిషన్లు, నోటీసుల పేరుతో కుట్రలు
- నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం
- తులం బంగారం ఏది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమాయే?
- రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




**మహా:** ప్రజా పాలన పర్సంటేజీల పాలనగా మారిందని కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవినీతి, కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసుల డ్రామా అడుతున్నారని విమర్శించారు. కమిటీల పేరుతో, కమీషన్‌ల పేరుతో కాలయాపన చేసే ప్రయత్నాలను చూస్తూ ఊరోకమని హెచ్చరించారు. బుధవారం నల్గొండలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వటంపై స్పందించారు. 'గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది. అందులో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు. కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయోగంగా చూపించేందుకు కాంగ్రెస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్ర. ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూది పింజలు లాగా తేలిపోతాయన్నారు. దేశంలోని న్యాయవ్యవస్థ మీద అపార గౌరవం ఉంది. ముమ్మాటికి ధర్మం గెలుస్తుంది' అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు మేలు చేసిన వారిని దేవుడు కాపాడుతాడన్న నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కమీషన్ల కోసం కక్కుర్తి పడడంతో వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు ఆ నిర్మాణ సంస్థ మీద చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. వట్టెం పంప్ హౌస్ మునగడం, పెద్దవాగు ప్రాజెక్టు రెండు సార్లు కొట్టుకుపోవడం మీద కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపలేదని గుర్తు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రయత్నాలను చూస్తూ ఊరుకోం..**

ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి 3 నెలలు గడుస్తుంటే అందులో నుంచి శవాలను తీసే సోయి ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. అసలు ఆ టన్నెల్ ఎందుకు కూలిందో చెప్పే తెలివి ముఖ్యమంత్రికి, మంత్రులకు లేదన్నారు. సమర్థవంతమైన ప్రభుత్వం ఉంటే ఈ మూడు నెలల కాలంలో మంగళ గ్రహం నుంచి కూడా మనుషులను తిరిగి తెచ్చేదని చెప్పారు. కానీ ఈ చేత కానీ ప్రభుత్వానికి టన్నెల్ నుంచి చనిపోయిన వారి శవాలు తెచ్చే శక్తి లేదని కామెంట్స్ చేశారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రతీ హామీని అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. హామీలు అమలు చేయకుండా డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే చిల్లర మల్లర ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. కమిటీల పేరుతో, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల అమలును పక్కనపెడదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని కేటీఆర్ హెచ్చరించారు. నెలకు 2,500 రూపాయలు ఎప్పుడు ఇస్తావని అడుగుతున్న కోటి 68 లక్షల మంది ఆడబిడ్డల తరపున, తులం బంగారం ఏది అని అడుగుతున్న ఆడపిల్లల తల్లిదండ్రుల తరపున, నెలకు 4000 రూపాయల పెన్షన్ ఎప్పుడిస్తావని అడుగుతున్న పెద్ద మనుషుల తరపున ప్రభుత్వంతో బీఆర్ఎస్ కొట్లాడుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రతి హామీని అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వంలో 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఏ పని జరగదని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అంటూ కేటీఆర్ కామెంట్స్ చేశారు.



## హెలికాప్టర్‌లో మంత్రి ఉత్తమ్

- అత్యవసర ల్యాండింగ్
- ఇంజిన్‌లో సాంకేతిక లోపమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశం

**మహా :** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటనతో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొన్నప్పటికీ, మంత్రి సహా హెలికాప్టర్‌లోని వారంతా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓ అధికారిక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి కోదాడకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బుధవారం బయలుదేరారు. హెలికాప్టర్ గాల్లోకి లేచిన కొద్దిసేపటికే ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు పైలట్ గుర్తించారు. అప్రమత్తమైన పైలట్, వెంటనే హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దించేందుకు నిర్ణయించి, కోదాడ సమీపంలోని ఓ ప్రదేశంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు, భద్రతా సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన కోదాడ పర్యటనను రద్దు చేసుకుని, రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తిరిగి పయనమయ్యారు. జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించింది.

# ఎస్టీ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## అందుకే ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది

- వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి
- విద్యకు సీఎం రేవంత్ రెడ్డి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు
- ఇక నుంచి టీచర్లకు రెండు సార్లు ట్రైనింగ్
- జూన్‌లో ఒక దఫా.. దసరా, సంక్రాంతి మధ్య మరో దఫా: మంత్రి సీతక్క
- ఆదివాసీ భవన్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'మిక్స్ సక్సెస్ మీట్ 2025'




**హైదరాబాద్, మహా:** ఎస్టీ విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అందుకే గిరిజన విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఆదివాసీ గిరిజన విద్యార్థులు తమ ప్రత్యేకతను కాపాడుకోవాలని సూచించారు. మన ప్రత్యేకతను కోల్పోతే మన అస్తిత్వం కనుమరుగవుతుందని, అదే జరిగితే మన అభివృద్ధిని ఎవరూ పట్టించుకోరని చెప్పారు. బుధవారం బంజారా హిల్స్‌లోని కొమురం భీం ఆదివాసి భవన్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అకడమిక్ సక్సెస్ మీట్ 2025 కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యా సంస్థల విద్యార్థులను సన్మానించారు. చదువులో సత్తా చాటిన గిరిజన విద్యార్థులకు, గిరిజన విద్యా సంస్థల సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనులు తమ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాలని విద్యాసంస్థల్లో ఎస్టీల ప్రత్యేక సంస్కృతిని కాపాడాలన్నారు. ఆదివాసీ గిరిజనులో సాంస్కృతిక మార్పు జరగ కూడదని గిరిజన విద్యాసంస్థల్లో బోధిస్తున్న ఇతర వర్గాల టీచర్లు తమ సంస్కృతి సాంప్రదాయాలను గిరిజన విద్యార్థుల మీద రుద్ద వద్దని చెప్పారు. చదువుతోపాటు ఆదివాసీ గిరిజన సంప్రదాయాలు నేర్పించాలని సూచించారు.


**ఇకపై రెండు సార్లు శిక్షణ..**

విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, 8 ఏళ్ల తర్వాత డైట్ ఛార్జీలు, పదహారేళ్ల తర్వాత కాస్మొటిక్ ఛార్జీలు పెంచినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ఏడాది నుంచి ఏడాదికి రెండు సార్లు టీచర్స్‌కు శిక్షణ ఇవ్వనున్నామని, పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో ఒక దఫా.. దసరా సంక్రాంతి మధ్యలో రెండో దఫా ట్రైనింగ్ ఇస్తామని వెల్లడించారు. 2014 వరకు మన జాతుల మీద, గిరిజన సంస్కృతి మీద పరిశోధన జరిగిందని గత పది సంవత్సరాలలో మన సంస్కృతిపై అధ్యయన పరిశోధనలు తగ్గిపోయాన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఐటీడీఏలు నిర్వీర్యం అయ్యాయని వీటిని తిరిగి బలోపేతం చేయాలని సీఎం సూచించారన్నారు. పది, ఇంటర్ తర్వాత స్టూడెంట్స్ గైడెన్స్ దొరకట్లేదని సరైన మార్గదర్శకత్వం అవసరం అన్నారు. మనల్ని మనం గౌరవం పెంచుకోవాలనే మొదటిసారిగా ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రతిభా పురస్కారాలు అందుకోలేక పోయిన విద్యార్థులు మరింత పట్టుదలతో చదవాలని సూచించారు. ట్రైబల్ అని చెప్పుకుంటే సమాజంలో చిన్నచూపు చూస్తారనే భయం ఇప్పటి విద్యార్థులకు ఉందని అయితే వీటికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. మన జాతుల నుంచి ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారని చెప్పారు. మనం ఎవరికీ తక్కువ కాదని తెలిపారు.

# రాజీవ్ సేవలు మరువలేం

## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు

- భారత్‌ను బలమైన దేశంగా ఆయన నిలబెట్టారు..
- సెక్రటేరియట్ వద్ద ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి
- ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి..
- పాకిస్థాన్‌కు ఇందిర బుద్ధిచెబితే, మోదీ వెనకడుగు వేశారు
- గతంలో యుద్ధం జరిగినప్పుడు అమెరికా ఒత్తిళ్లు పట్టించుకోలేదు
- రాహుల్‌ను విమర్శించడం వారి చేతకాని తనానికి నిదర్శనం
- దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం..
- మోదీ సర్కార్‌పై సీఎం సంచలన వ్యాఖ్యలు





**హైదరాబాద్, మహా:** దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారని ఎద్దేవా చేశారు. తాము బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి.. మద్దతు తెలిపామని గుర్తు చేశారు. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారని గుర్తు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు.. రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబంతో పాటు కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతామని.. అది తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తామన్నారు.

**ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తి..**

ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రాజీవ్ గాంధీ నిలబెట్టారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని వివరించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారన్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన సోదాహరణగా వివరించారు. తమ దేశాన్ని తామే రక్షించుకోగలుగుతామని.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు. అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.



## మాజీ మంత్రి నాగంకు సుప్రీంలో చుక్కెదురు

- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల అక్రమాలపై సీబీఐ దర్యాప్తు కోరితూ నాగం పిటిషన్
- పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- విచారణ జరిపిన జస్టిస్ బివి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం

**మహా :** పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలున్నాయంటూ, సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకునే అవసరం లేదని స్పష్టంగా పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారించింది. దాదాపు ఐదేళ్లుగా విచారణ కొనసాగుతున్న ఈ పిటిషన్‌కు బుధవారంతో తెర పడింది. మేఘా ఇంజినీరింగ్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించి ఐదు పిటిషన్లు కొట్టివేయబడ్డాయి. ఇందులో ఎలాంటి మోసం లేదని, అవకతవకలు లేవని సివిసీ నివేదికలో కూడా తేల్చిందని తెలిపారు. ఎస్టిమేట్లు పెరిగిన విషయాన్ని తప్పుగా చూపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా బీహెచ్ఈఎల్ వంటి కీలక భాగస్వామి సంస్థ కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. ఒకటి రెండు డాక్యుమెంట్లను ఆధారంగా చేసుకొని ఈ కేసులు వేయడం దురుద్దేశపూరితమని పేర్కొన్నారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ సజావుగా కొనసాగుతోందని, అభివృద్ధికి ఇది కీలకమైందని అన్నారు. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించినా, కోర్టు వాటిని సమర్థించకపోవడంతో పిటిషన్‌ను తిరస్కరించింది. కృష్ణా జలాలను ఎత్తిపోసి, నీటి కొరతతో ఇబ్బందిపడుతున్న పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు నీటి అవసరాలను తీర్చే ఉద్దేశంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అత్యంత భారీ పంపులతో నిర్మితమైన అత్యాధునిక ఎత్తిపోతల వ్యవస్థగా నిలవనుంది.

# ముందస్తు ఋతుపవనాలు

## జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసిన ప్రభుత్వం.. అందుబాటులో ఎస్ డీఆర్ఎఫ్, ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు

**మహా :** ప్రస్తుత వర్షా కాల సీజన్ లో ఈ నెలాఖరులోగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయని, దీనితో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున, ఏవిధమైన విపత్తులు జరుగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మే మాసాంతం వరకే రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జిల్లాలకు ముందస్తు చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తగు మార్గదర్శకాలను విడుదల చేశారు. గత 2024 ఆగస్టు మాసంలో వచ్చిన భారీ వర్షాలతో సకాలంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు చేరుకోకపోవడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగానే ఈసారి 12 స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్స్ (ఎస్ డీఆర్ఎఫ్) లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక్కో టీమ్ లో తెలంగాణా స్పెషల్ పోలీస్ కు చెందిన 100 మంది సుశిక్షితులైన పోలీసులు ఉంటారని, ఈ బృందాలను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా, ఎక్కడైనా భారీ వర్షాలు, తుఫానులు వచ్చినా, వెంటనే సమీపంలోని ఎస్ డీఆర్ఎఫ్ బృందాలు చేరుకుంటాయని కలెక్టర్లకు తెలిపింది. దీనితో పాటు, ఈ సారి 3 ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చే జిల్లాల్లో ఈసారి ప్రత్యేకంగా అదనపు ఎన్ డీఆర్ఎఫ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఎన్ డీఆర్ఎఫ్ కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని ఫైర్ స్టేషన్లలో ఫైర్ సిబ్బందికి ప్రత్యేకంగా విపత్తుల నివారణ చర్యలపై శిక్షణను ఇప్పించామన్నారు. హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాలకు తక్షణమే స్పందించేలా హైడ్రా బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వర్షాలు వస్తే నష్టాలను తగ్గించడానికి పై చర్యలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశముంటే, సంబంధిత జిల్లాలకు కేటాయించిన ఎస్ డీఆర్ఎఫ్, ఎన్ డీఆర్ఎఫ్ బృందాలతో టచ్ లో ఉండాలని ఆయా బృందాల వివరాలు సంబంధిత అధికారులకు కూడా ఇవ్వాలని సూచించారు. అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల ఫైర్ ఆఫీసర్లతో సంప్రదిస్తూ, స్టేట్ డిజాస్టర్ ఫోర్స్ సేవలను పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో ఎన్ డీఆర్ఎఫ్ సేవలు కావాలంటే స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ శాఖతో టచ్ లో ఉండాలని పేర్కొన్నారు. విపత్తుల నివారణలో సుశిక్షితులైన సింగరేణి కాలరీస్ సిబ్బంది సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. తమ జిల్లాలోని వరదలు, వర్షాల వల్లముంపు ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేశారు.

**తెలంగాణలో రాబోయే 5 రోజులు వర్షా లు..**


ఎండాకాలమా.. వానాకాలమా.. అర్థం కాని పరిస్థితుల్లోకి మారింది వాతావరణం. మండే ఎండల టైంలో.. వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు మరో బ్రేకింగ్ వెదర్ రిపోర్ట్ వచ్చేసింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. ముందు ద్రోణిగా కొనసాగి 12 గంటల్లో అది అల్పపీడనంగా మారిందని వాతావరణ శాఖ ప్రకటించింది. అర్థ రాత్రికి సముద్రంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది రాబోయే 36 గంటల్లో అంటే 2025, మే 22వ తేదీ అర్థరాత్రికి వాయుగుండంగా మారనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. బంగాళాతంలో ఏర్పడే వాయుగుండం వల్ల రాబోయే ఐదు రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలోనూ రాబోయే ఐదు రోజులు అంటే మే 26వ తేదీ వరకు వర్షాలు పడనున్నట్లు స్పష్టం చేసింది. ఈ వర్షాలు ఈదురు గాలులతో ఉంటాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ వర్షాలు పడతాయని.. ఇప్పటికే కోదాడ, సూర్యాపేట, హుజూర్ నగర్ ఏరియాల్లో వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలోని పశ్చిమ, తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని.. మొత్తం 15 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది. నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని ప్రకటించింది. ప్రజలు.. ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంటలను కాపాడుకోవాలని సూచించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు

## మావోయిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామని వెల్లడి

**మహా :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భద్రతా బలగాల సాహసోపేతంగా వ్యవహరించాయంటూ కొనియాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (70) కూడా మరణించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నక్సలిజం నిర్మూలనలో ఒక మైలురాయి వంటి విజయమని ఆయన అభివర్ణించారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు మోదీ



ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా తన పోస్టులో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన పోస్టును ప్రధాని నరేంద్ర మోదీ రీపోస్ట్ చేస్తూ భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్వపడుతున్నాను. మావోయిజం ముప్పును పూర్తిగా తొలగించి, ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని తన సందేశంలో తెలిపారు. మాఢ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ కూంబింగ్‌లో బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్ట పర్వత ప్రాంతాల్లో 24 రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఆపరేషన్‌లో 16 మంది మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. తాజా ఘటనతో మావోయిస్టుల ఏరివేత చర్యలు మరింత ముమ్మరమయ్యాయని స్పష్టమవుతోంది.

# కేటీఆర్‌కు పిచ్చెక్కింది

- డ్రామాలు బంద్ చేయకపోతే ప్రజలే బుద్ధి చెప్తారు
- ప్రభుత్వంపై పిచ్చి కూతలు కూస్తే తాట తీస్తాం
- కేటీఆర్‌పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఫైర్

**మహా:** డ్రామాలు బంద్ చేయకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు. కేటీఆర్ పిచ్చెక్కిందని, నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై పిచ్చి కూతలు కూస్తే తాట తీస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని, జనాల్లో మైలేజ్ పోయిందనే బాధలో బీఆర్ఎస్ ఇష్టరీతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా పోతుందని కామెంట్స్ చేశారు. నల్లగొండ జిల్లాలో మంత్రులు తాగు, సాగు నీటి కోసం కష్టపడుతున్నారని, ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి డెవలప్ చేస్తున్నారని చెప్పారు. మంత్రి ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు చాలా కష్టపడుతున్నారని ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు
04
గురువారం, హైదరాబాద్
22-05-2025
WWW.MAHAADAILY.COM





# మూడేళ్ళలో పర్యటనల ఖర్చు రూ.258 కోట్లు

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హోటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు. ఖర్గే అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లగా రూ. 258కోట్లు ఖర్చయినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. అదే 2024 సెప్టెంబర్ లో యూఎస్ పర్యటనకు రూ.15.33కోట్లు ఖర్చయిందన్నారు. 2022 నుంచి 2024 మధ్య ప్రధాని మోదీ సందర్శించిన విదేశీ దేశాల జాబితాలో అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానా ఉన్నాయి.

# 11 ఏళ్ళలో.. 151 విదేశీ పర్యటనలు

## ప్రపంచాన్ని చుట్టిన మోదీ

## మన విదేశాంగ విధానం ఎంత పర్ ఫెక్ట్ ?

(మహా స్పెషల్ )

భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలన్నీ మెచ్చుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పలుమార్లు చెప్పారు. గడచిన దశాబ్ద కాలంలో ప్రధాని మోదీ పలు దేశాలతో దౌత్యపరమైన సమావేశాలు నిర్వహించారు. ఈ నేపద్యంలో భారత్ ప్రపంచంలోని పలు దేశాల నడుమ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుందని భారత విదేశాంగశాఖ గొప్పగా చెప్పింది. తాజాగా భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో మద్దతుదారులెవరో.. మన వాళ్ళెవరో తేలిపోయింది. మన నుండి సాయం పొందిన టర్కీ లాంటి దేశాలు ప్రత్యర్ధి పాక్ కు సాయం చేయగా, బంగ్లాదేశ్ కూడా బుసలుకొట్టింది. మరింత పటిష్ట విదేశాంగ విధానం అవసరాన్ని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. గత 11 సంవత్సరాలలో, ప్రధానమంత్రి మోదీ 151 విదేశీ పర్యటనలు చేసి 72 దేశాలను సందర్శించారు. వీటిలో, ఆయన 10 సార్లు అమెరికాను సందర్శించారు. అయినప్పటికీ, మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంలో మన దేశం ఒంటరిగా నిలుస్తుంది. విదేశాలను సందర్శించి, ఫోటోలకు పోజులివ్వడమే ప్రధానమంత్రి పని" అని ఏఐసిసి అధినేత మల్లిఖార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ప్రధాని మోదీ విదేశీ పర్యటనల జాబితా**

1. అమెరికా 2014,2015, 2016, 2017, 2019, 2021, 2023, 2024, 2025
2. యుఏఈ 2015, 2018, 2022, 2023, 2024
3. ఫ్రాన్స్ 2015, 2017, 2022, 2023, 2025
4. జపాన్ 2014, 2016, 2018, 2022, 2023
5. జర్మనీ 2015,2017, 2022
6. నేపాల్ 2014, 2018, 2022
7. సింగపూర్ 2015, 2018, 2024
8. శ్రీలంక 2015, 2017, 2025
9. చైనా 2015, 2016, 2018
10. కజకిస్థాన్ 2015, 2017, 2024
11. భూటాన్ 2014, 2019, 2024
12 ఉజ్జెకిస్థాన్ 2015, 2016, 2022
13. సౌదీ అరేబియా 2016, 2019, 2025
14, మయన్మార్ 2014, 2017

**టూర్లు ఇలా...**

- బ్రెజిల్(జూలై 13, 2014 జూలై 17, 2014)
- సీషెల్స్, మారిషస్, శ్రీలంక (మార్చి 10, 2015 మార్చి 14, 2015)
- ఫ్రాన్స్, జర్మనీ, కెనడా (ఏప్రిల్ 10, 2015 ఏప్రిల్ 18, 2015)
- చైనా, మంగోలియా, దక్షిణ కొరియా (మే 14, 2015 మే 19, 2015)
- బంగ్లాదేశ్ (జూన్ 06, 2015 జూన్ 07, 2015)
- రష్యా(జూలై 06, 2015 జూలై 13, 2015)
- ఐర్లాండ్ , అమెరికా ( సెప్టెంబర్ 23, 2015 సెప్టెంబర్ 29, 2015)
- యునైటెడ్ కింగ్‌డమ్, టర్కీ(నవంబర్ 12, 2015 నవంబర్ 16, 2015)
- మలేషియా, సింగపూర్(నవంబర్ 21, 2015 నవంబర్ 24, 2015)
- రష్యా(డిసెంబర్ 23, 2015 డిసెంబర్ 24, 2015)
- బెల్జియం, అమెరికా, సౌదీ అరేబియా(మార్చి 30, 2016 ఏప్రిల్ 03, 2016)
- ఇరాన్ (మే 22, 2016 మే 23, 2016)
- ఆఫ్ఘనిస్తాన్, ఖతార్, స్విట్జర్లాండ్, అమెరికా, మెక్సికో (జూన్ 04, 2016 జూన్ 08, 2016)
- మొజాంబిక్, దక్షిణాఫ్రికా, టాంజానియా, కెన్యా(జూలై 07, 2016 జూలై 11, 2016)
- వియత్నాం, చైనా(సెప్టెంబర్ 02, 2016 సెప్టెంబర్ 05, 2016)
- లావోస్(సెప్టెంబర్ 07, 2016 సెప్టెంబర్ 08, 2016)
- శ్రీలంక (మే 11, 2017 మే 12, 2017)
- జర్మనీ, స్పెయిన్, రష్యా, ఫ్రాన్స్(మే 29, 2017 జూన్ 03, 2017)
- పోర్చుగల్, అమెరికా, నెదర్లాండ్స్(జూన్ 24, 2017 జూన్ 27, 2017)
- ఇజ్రాయెల్, జర్మనీ(జూలై 04, 2017 జూలై 08, 2017)
- చైనా, మయన్మార్(సెప్టెంబర్ 03, 2017 సెప్టెంబర్ 07, 2017)
- ఫిలిప్పీన్స్(నవంబర్ 12, 2017 నవంబర్ 14, 2017)
- దావోస్ (స్విట్జర్లాండ్)(జనవరి 22, 2018 జనవరి 23, 2018)
- జోర్డాన్, పాలస్తీనా, యుఎఈ, ఒమన్(ఫిబ్రవరి 09, 2018 ఫిబ్రవరి 12, 2018)
- స్వీడన్, యూకె, జర్మనీ(ఏప్రిల్ 16, 2018 ఏప్రిల్ 20, 2018)
- రష్యా (మే 21, 2018 మే 22, 2018)
- ఇండోనేషియా, మలేషియా, సింగపూర్(మే 29, 2018 జూన్ 02, 2018)
- రువాండా, ఉగాండా, దక్షిణాఫ్రికా(జూలై 23, 2018 జూలై 28, 2018)
- సింగపూర్(నవంబర్ 13, 2018 నవంబర్ 15, 2018)
- మాల్దీవులు(నవంబర్ 17, 2018 నవంబర్ 17, 2018)
  అర్జెంటీనా(నవంబర్ 28, 2018 డిసెంబర్ 03, 2018)
- దక్షిణ కొరియా(ఫిబ్రవరి 21, 2019 ఫిబ్రవరి 22, 2019)
- మాల్దీవులు, శ్రీలంక (జూన్ 08, 2019 జూన్ 09, 2019)
- కిర్గిజ్స్తాన్(జూన్ 13, 2019 జూన్ 14, 2019)
- జపాన్ పర్యటన (జూన్ 27, 2019 జూన్ 29, 2019)
- ఫ్రాన్స్, యూఏఈ, బహ్రెయిన్ (ఆగస్టు 22, 2019 ఆగస్టు 27, 2019)
- రష్యా (సెప్టెంబర్ 04, 2019 సెప్టెంబర్ 05, 2019)
- థాయిలాండ్(నవంబర్ 02, 2019 నవంబర్ 04, 2019)
- బ్రెజిల్(నవంబర్ 13, 2019 నవంబర్ 15, 2019)
- బంగ్లాదేశ్(మార్చి 26, 2021 మార్చి 27, 2021)
- అమెరికా(సెప్టెంబర్ 22, 2021 సెప్టెంబర్ 25, 2021)
- ఇటలీ, స్కాట్లాండ్(అక్టోబర్29, 2021 నవంబర్02, 2021)
- జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్ (మే 02, 2022 మే 05, 2022)
- జపాన్ (మే 23, 2022 మే 24, 2022)
- జర్మనీ, యూఏఈ(జూన్ 26, 2022 జూన్ 28, 2022)
- ఇండోనేషియా(నవంబర్ 14, 2022 నవంబర్ 16, 2022)
- జపాన్, పాపువా న్యూ గినియా, ఆస్ట్రేలియా (మే 19, 2023 మే 25, 2023)
- అమెరికా, ఈజిప్టు(జూన్ 20, 2023 జూన్ 25, 2023)
- ఫ్రాన్స్, యూఏఈ(జూలై 13, 2023 జూలై 15, 2023)
- దక్షిణాఫ్రికా, గ్రీస్(ఆగస్టు 22, 2023 ఆగస్టు 26, 2023)
- ఇండోనేషియా (సెప్టెంబర్ 06, 2023 సెప్టెంబర్ 07, 2023)
- దుబాయ్ పర్యటన (నవంబర్ 30, 2023 డిసెంబర్ 01, 2023)
- యూఏఈ, ఖతార్(ఫిబ్రవరి 13, 2024 ఫిబ్రవరి 15, 2024)
- ఇటలీ(జూన్ 13, 2024 జూన్ 14, 2024)
- రష్యా, ఆస్ట్రియా(జూలై 08, 2024 జూలై 10, 2024)
- పోలాండ్, ఉక్రెయిన్(ఆగస్టు 21, 2024 ఆగస్టు 23, 2024)
- బ్రూనై,సింగపూర్(సెప్టెంబర్ 03, 2024 సెప్టెంబర్ 05, 2024)
- లావోస్(అక్టోబర్ 10, 2024 అక్టోబర్ 11, 2024)
- నైజీరియా, బ్రెజిల్, గయానా(నవంబర్ 16, 2024 నవంబర్ 22, 2024)
- ప్రధాని మోదీ కువైట్ పర్యటన (డిసెంబర్ 21, 2024 డిసెంబర్ 22, 2024)



# పెండింగ్ బిల్లులు క్లియర్!

## 9,900 బిల్లులు చెల్లించిన ప్రభుత్వం

### పంచాయతీలకు రూ.153 కోట్లు, ఎస్‌డీఎఫ్ పనులకు మరో రూ.85 కోట్లు విడుదల




**మహా:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్క రోజులోనే రూ.153 కోట్లు విడుదల చేస్తూ 9990 పెండింగ్ బిల్లులను క్లియర్ చేసింది. ముఖ్యంగా రూ.10 లక్షల లోపు బిల్లులను ఈ విడతలో చెల్లించడం గమనార్హం. 2024 ఆగస్టు వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం, గత ప్రభుత్వం మిగిల్చిన భారీ మొత్తంలో పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు నడుం బిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల కోసం గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు విడుదల కావడం, అభివృద్ధికి అద్దం పడుతోంది. ఇకపోతే, ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) కింద చేపట్టిన వివిధ పనుల కోసం రూ.85 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇది గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం ఇవ్వనుంది. నేడు ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమంపై చర్చ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియట్‌లో ఎంఐఎం ఎమ్మెల్యేలతో మరో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఇందులో ఓల్డ్ సిటీ సమస్యల పరిష్కారంపై చర్చించనున్నారు. ఈ చర్యలన్నీ గ్రామీణాభివృద్ధి, యువత సంక్షేమం, పట్టణ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి.

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపు




**మహా:** నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం గెలవాలని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. బ్లాక్, వార్డు అధ్యక్షుల దరఖాస్తులను పీసీసీ పరిశీలకులు పవన్ మల్లాది స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, సన్నవడ్లకు బోనస్, ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. కార్యకర్తలు, నేతల అందరి ఆశీర్వాదంతో తాను మంత్రిని అయ్యానని.. సిద్దిపేట జిల్లాలో చాలా కార్యక్రమాలు చేస్తున్నానని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు గానూ 20 స్థానాలు గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఉమ్మాపూర్ వద్ద ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో హుస్నాబాద్‌లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలని కోరుకున్నారు. మహా సముద్రం ప్రాంతం టూరిజం ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. హుస్నాబాద్ టౌన్ నుంచి రాజీవ్ రహదారికి ఫోర్ లైన్ రోడ్డు పనులు జరుగుతాయని తెలిపారు. హుస్నాబాద్‌లో 150 పడకల ఆస్పత్రికి స్థలం చూశామని అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి గౌరవెల్లి ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాలువలను తవ్వడానికి భూసేకరణ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. హుస్నాబాద్ పక్కన చౌటపల్లిలో పారిశ్రామిక కారిడార్ తీసుకువస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# తలసీమియా బాధితులకు కామినేనిలో ఉచిత వైద్యసేవలు

### ఉచిత హెమటాలజీ క్యాంపు నిర్వహిస్తున్నామని ఆస్పత్రి డాక్టర్ల వెల్లడి




**ఎల్బీనగర్,మహా:** తలసీమియా బాధితులకు ఎల్బీనగర్లోని కామినేని ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని కామినేని ఆస్పత్రి పిల్లల వైద్యవిభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ ఎస్. నరసింహారావు చెప్పారు. బుధవారం ఆస్పత్రిలో ఆయా విభాగాల అధిపతులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఎస్నర్సింహారావు మాట్లాడుతూ.. 'తలసీమియా జన్యు సంబంధిత వ్యాధి. పిల్లలు ఎప్పుడూ అలసటగా, బలహీనంగా కనపడుతున్నా, ముఖం పసుపు లేదా తెల్లగా మారినా, ఎదుగుదల ఆలస్యంగా అనిపిస్తున్నా, ముఖం ఎముకల ఆకృతి అసాధారణంగా మారినా, తరచు జ్వరం లేదా ఇన్ఫెక్షన్లు వస్తున్నా, మూత్రం ముదురు రంగులో ఉంటున్నా వెంటనే తల్లిదండ్రులు గమనించి తలసీమియా సంబంధిత వైద్య పరీక్షలు చేయించాలి' అని సూచించారు. ఈ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స ప్రారంభిస్తే పిల్లల ప్రాణాలు కాపాడవచ్చని ఆయన చెప్పారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా.. ప్రాణాల మీదకు తెచ్చే ఈ వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే, ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించుకోవడం, మందులు వాడడం ద్వారా పిల్లలను కాపాడుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల్లో తలసీమియాపై అవగాహన కల్పించి, పిల్లలకు సంబంధిత పరీక్షలు చేసేందుకు కామినేని ఆస్పత్రిలో ఉచిత హెమటాలజీ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో పిల్లలకు పలు విభాగాల డాక్టర్లు పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొని, ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు 8985450534 అనే నంబరులో సంప్రదించాలని చెప్పారు. సమావేశంలో ఆయా విభాగాల అధిపతులు కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ కంచన్ ఎస్.చన్నావర్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్.జయంతి, కన్సల్టెంట్ మెడికల్ హెమటాలజిస్ట్ డాక్టర్ ఎం. శ్రీనివాస్, జెనెటిక్స్, మాలిక్యులర్ మెడిసిన్ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనీ క్యూ హసన్, జెనెటిక్స్ కౌన్సిలర్ డాక్టర్ శ్రీలత కొమాండూర్, ఇమ్యునోహెమటాలజీ, రక్తమార్పిడి విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎన్.వివేకానంద్, ఇమ్యునోహెమటాలజీ, రక్తమార్పిడి విభాగం కన్సల్టెంట్ డాక్టర్ అన్నే పునీత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో రాజీవ్ హస్తం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్, మహా:** అతిపిన వయసులోనే భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించి దేశ భవిష్యత్తుకు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు నేటి అభివృద్ధికి ఎంతో కీలకమని భారత ఆధునిక స్వామికుడు కీర్తిశేషులు రాజీవ్ గాంధీ అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజీవ్ గాంధీ 34 వర్ధంతి నివాళిని ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ కాంగ్రెస్ శ్రేణులు కలిసి పెద్ద ఎత్తున పూలమాలలు అర్పించి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బ్రెడ్ పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. అతిపిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవిని అధిష్ఠించిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయనీ అన్నారు. ఆయన దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచా యతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారనీ, 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారన్నారు.

# మైనారిటీ మహిళలకు ఉచితంగా 200 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ

### మహిళలకు స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వాలంబనే ధ్యేయం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ సహకారం



**రాజేంద్రనగర్, మహా** : ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారులతో కలిసి లబ్దిదారులకు అందచేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మైనారిటీ సోదరీ సోదరీమణులకు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుంది అన్నారు. తెలంగాణలో మహిళలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులో మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఏసీపీ రంగస్వామిని అభినందించిన రాష్ట్ర డీజీపీ జితేందర్




**షాద్ నగర్, మహా:** ఓ హత్య కేసులో మిస్టరీని చేదించి కేసును కొలిక్కి తెచ్చిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఏసిపి రంగస్వామిని స్వయాన రాష్ట్ర డిజిపి జితేందర్ అభినందించారు. షాద్ నగర్ డివిజన్ పరిధిలోని కడ్తాల పోలీస్ స్టేషన్లో జరిగిన ఓ హత్య కేసును ఎసిపి రంగస్వామి బృందం దర్యాప్తు జరిపారు. కడ్తాల అప్పటి సీఐ శివ ప్రసాద్, ఎస్సై వరప్రసాద్ మరియు హోంగార్డు పాండు నేతృత్వంలోని బృందాన్ని డీజీపీ జితేందర్ గురువారం అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కడ్తాల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 130/24 కేసులో సెక్షన్లు 302, 202, 364, 120బి ఐపీసీ మరియు ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(2)వి పలు సెక్షన్ల కింద నమోదైన కేసులో ఈ దారుణ హత్య కేసును పరిష్కరించడంలో ఏసీపీ రంగస్వామి బృందం అత్యంత కీలకంగా వ్యవహరించారు. కేసుకు సంబంధించి ఎంతో అంకితభావంతో దర్యాప్తు జరిపి, కేసులో పురోగతి పట్ల కృషి చేసినందుకు రాష్ట్ర డిజిపి అభినందిస్తూ రివార్డును అందజేశారు. అదేవిధంగా వృత్తి నైపుణ్యం న్యాయం పట్ల నిబద్ధత ను పరిగణలోకి తీసుకొని ఎసిపి రంగస్వామిని అభినందించారు. షాద్ నగర్ ఎసిపిగా పనిచేసిన రంగస్వామి ఇటీవలే జరిగిన సాధారణ బదిలీల్లో బిజెపి కార్యాలయానికి ఆయన రిపోర్ట్ చేశారు. ప్రస్తుతానికి ఏసీపీ రంగస్వామి ఇంకా రిలీవ్ కాలేదు. బదిలీ సమయంలో రంగస్వామి ఈ అవార్డును సాక్షాత్తు డిజిపి జితేందర్ చేతుల మీదుగా అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన బదిలీ తర్వాత ఇలాంటి అత్యున్నత అభినందనలు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి స్థానిక మీడియాకు తెలిపారు.

# విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీలో సీసీ కెమెరాలు, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

### హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, కార్పొరేటర్ సుజాత నాయక్



**బాలాపూర్ మహా:** విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మల్కాజ్గిరి ఎంపీ గా ఉన్నప్పుడు మంజూరు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవాన్ని,కాలనీ లో 580 మీటర్ల సిసి రోడ్ల పనుల ప్రారంభోత్సవాన్ని కాలనీ కార్యవర్గం వాసుల తో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ సుజాత నాయక్. సీసీ కెమెరాలు, సిసి రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా విశ్వేశ్వరయ్య కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తన సహకారం తో ముమ్మందు కాలనీ లోని రోడ్లు,డ్రైనేజీలను పూర్తి స్థాయిలో అతి త్వరలోనే పూర్తి చేయడానికి సహకరిస్తానని విశ్వేశ్వరాయ కాలనీ తో పాటు హస్తినాపురం లోని అన్ని కాలనీలా అభివృద్ధి కి మరికొన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హస్తినాపురం డివిజన్అ భివృద్ధి కోసమే పార్టీ మారానని నేడు మనకు నిధులు రూపంలో హస్తినాపురం డివిజన్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

# కుంట్లూర్‌లో రోడ్డు ప్రమాదం

## ఎదురుగా వస్తున్న డీసీఎంను ఢీకొన్న కారు

### ప్రమాదంలో ముగ్గురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

### కుంట్లూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి





**ఎల్బీనగర్,మహా:** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని కుంట్లూర్ లో గోరు రోడ్డు ప్రమాదం జరిగింది.మృతుల కుటుంభ సభ్యులు, హయత్ నగర్ సీఐ నాగరాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కుంట్లూరు గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు పిన్నింటి చంద్రసేన రెడ్డి (24) చుంచు త్రినాథ్ రెడ్డి (24)చుంచు వర్షిత్ రెడ్డి (23) ఎలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డి (24)మంగళవారం రాత్రి పెద్ద అంబర్ పేటలో ఓ ఫంక్షన్ కు హాజరయ్యారు..ఆ తర్వాత సిటీ శివారులోని ఓ ఫార్మ్ హౌజ్ కు వెళ్లారు అక్కడే బస చేశారు.బుధవారం తెల్లవారుజామున మృతుల్లో ఒకరి స్కోడా కారులో తమ స్వగ్రామం కుంట్లూర్ కు వస్తున్నారు. కుంట్లూరు నుంచి పసుమాముల వైపు డీసీఎం వస్తుండగా ఆపోజిట్ రూట్ లో కారు వెళ్తుంది నారాయణ కాలేజ్ సమీపంలోని మూల మలుపు వద్ద అతివేగంతో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కుంట్లూర్ గ్రామానికి చెందిన నలుగురు యువకులలో త్రినాథ్ రెడ్డి,చుంచు వర్షిత్ రెడ్డి,చంద్రసేనా రెడ్డిలు స్పాట్ లో చనిపోయారు.పవన్ కళ్యాణ్ రెడ్డికి తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి కారులో ఇరుక్కున్న వారి మృతదేహాలను గడ్డపారల సాయంతో బయటకు తీశారు. రెండు నిమిషాలైతే ఎవరి ఇండ్లకు వారు చేరేవారని, అంతలోనే ప్రమాదం జరిగిందని స్థానికుల వాపోయారు.

**మృతులంతా ఇంటికి ఒకరే కొడుకులు**

కుంట్లూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు.మృతులంతా ఇంటికి ఒక్కగానొక్క కొడుకులే అవ్వడంరో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వీరు ఇటీవలే చదువులు పూర్తి చేసి, వ్యాపారం చేస్తున్నారు. ఇంటికి ఆసరాగా ఉంటారనుకున్న తమ పిల్లలు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ.కుటుంభ సభ్యులను ఓదార్చడం ఒవ్వరి వల్ల కాలేదు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గాయపడిన యువకుడి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఒకే గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.పోస్ట్ మార్టం నిమిత్తం బుధవారం సాయంత్రం ముగ్గురు యువకుల అంత్యక్రియలు ముగిశాయి. పెద్ద అంబర్ పేట మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానికులు బాధిత కుటుంబీకులను ఓదార్చారు. బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ సైతం ఆ కుటుంబాలను పరామర్శించారు.

**కుంట్లూర్ యాక్సిడెంట్ బాధిత కుటుంబసభ్యులకు మంత్రి**

కుంట్లూరులో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను భవనాల రాష్ట్ర రోడ్డు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించారు. యాక్సిడెంట్ లో చనిపోయిన ముగ్గురి ఇండ్ల వద్దకు వెళ్లి మృతదేహాలకు నివాళి అర్పించారు.వారి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'కారు ఎక్కగానే చిన్నవారైనా.. పెద్దవారైనా సీటు బెల్టు ధరించాలని సూచించారు. యువకులు ఎవరైనా ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేసే ముందు. ఇంటివద్ద ఉన్న తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలన్నారు. వేగాన్ని నియంత్రించుకోవాలి' తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చొద్దని సూచించారు.మంత్రి వెంట రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సుప్రసేనారెడ్డి తదితరులు ఉన్నారు.



# విశాఖలో షర్మిల నిరాహార దీక్ష

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.స్టీల్ ప్లాంట్ లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతో పాటు ఇతర డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్ కార్మికులకు ఆమె మద్దతు తెలిపారు. 2021లో నాటి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోగా.. అప్పటి నుంచి వైఎస్ షర్మిల దీక్ష చేస్తూనే ఉన్నారు. మే 6వ తేదీన ఒక్కరోజు నిరాహార దీక్ష చేసిన షర్మిల బీజేపీ హయాంలో స్టీల్ ప్లాంట్ కు కష్టాలు వచ్చాయని విమర్శించారు. అదానీకి మేలు చేయాలని స్టీల్ ప్లాంట్ ను చంపేస్తున్నారని ఆమె ఆరోపించారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని షర్మిల గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ప్లాంట్లో 34 వేల మంది ఉద్యోగులు ఉంటే.. 11 సంవత్సరాల్లో కారణం లేకుండా అనేకమందిని తొలగించారని ఆరోపించారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్లో 20 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేము: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మహా** : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ప్రధానిగా ఐటి రంగానికి ప్రాధాన్యతనిచ్చారు. భారతదేశం ఆర్థికంగా పురోగమనానికి తోడుపడ్డ నాయకుడు రాజీవ్ గాంధీ . దేశానికి చేసిన సేవలను కొనిఆడారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మొహమ్మద్ కాలేద్, డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాయిల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్, మహేష్, శ్రవణ్, జాన్ పాల్ లక్ష్మారెడ్డి , జాంగిర్ ఖాన్, ప్రశాంత్, భరత్ రెడ్డి , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చల్ల నరసింహారెడ్డి



**బాలాపూర్ మహా:** ఆధునిక భారత నిర్మాత,మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లెలగూడ లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన రంగారెడ్డి జిల్లా TUFIDC చైర్మన్ చల్లా నరసింహారెడ్డి. దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలబడ్డారని చల్ల నరసింహారెడ్డి కొనియాడారు. ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.



# గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**రాజేంద్రనగర్, మహా:** శంషాబాద్ మండల పరిషత్ అభివృది అధికారి వారం రోజులు సేలువులో ఉన్నందున వారి స్థానంలో శైలజ మండల పరిషత్ అభివృది అధికారి మహేశ్వరం మండలం ఇంచార్జ్ గా నియమించడం జరిగినది. బుధవారం 21 తేదీన మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి శైలజ మండల పరిషత్ అభివృది అధికారులు పంచాయితీ కార్యదర్శులతో సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల గురించి గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.

# జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతో ప్రమాదాలకు తావు

## రోడ్డు మరమ్మతులు..., డ్రైనేజీ మట్టితో ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు




**రాజేంద్రనగర్, మహా:** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని మైలార్ దేవుపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ కాలువలో డ్రైనేజీ మట్టి తీసే రోడ్డుపైనే పోశారు. వారం గడుస్తున్న డ్రైనేజీ మట్టి తీసుకెళ్లే పరిస్థితి లేదు. దుర్గా నగర్ నుంచి ఆరంఘర్ వెళ్లి ప్రధాన రహదారిలో డ్రైనేజ్ మట్టి ఎక్కడికక్కడనే రోడ్డుపై కుప్పలుగా పోశారు. రోడ్డు ప్రమాదాలను నివారించే ప్రయత్నం ట్రాఫిక్ పోలీసులు ప్రయత్నించినా ఇలాంటి పొరపాట్లు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. దీనిపై జిహెచ్ఎంసి అధికారులు స్పందించి డ్రైనేజీ మట్టిని రోడ్డుపై నుంచి ఎత్తివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మైలార్ దేవ్ పల్లి నుంచి అరాంఘర్ వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# జియో, ఎయిర్‌టెల్, వీఐ.. చవకైన రీచార్జ్ ప్లాన్లు ఇవే...




టెలికాం కంపెనీలు టారీఫ్‌లు పెంచిన తర్వాత మొబైల్ రీఛార్జ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో చవకైన రీచార్జ్ ప్లాన్‌ల కోసం వినియోగదారులు చూస్తుంటారు. అటువంటివారి కోసం కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్ వంటి అవసరమైన అన్ని ప్రయోజనాలను తక్కువ ధరలో అందించే రీచార్జ్ ప్లాన్లను ఇక్కడ అందిస్తున్నాం. జియో, ఎయిర్ టెల్, వీఐలు రూ.200 లోపు ప్రీపెయిడ్ ప్లాన్లను అందిస్తున్నాయి. ఇవి అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా, ఎస్ఎంఎస్, అనేక అదనపు ప్రయోజనాలను అందిస్తాయి.

**ఎయిర్‌టెల్ రూ.199 ప్రీపెయిడ్ ప్లాన్**

ఎయిర్ టెల్ రూ.199 ప్రీపెయిడ్ ప్లాన్ వాలిడిటీ 28 రోజులు. ఇందులో, వినియోగదారులు మొత్తం 2 జిబి డేటా (రోజువారీ పరిమితి లేకుండా), ఏ నెట్వర్క్‌లోనైనా లోకల్, ఎస్టీడీ, రోమింగ్ అపరిమిత కాల్స్ పొందుతారు. ఈ ప్లాన్లో మొత్తం 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి.

**జియో రూ.189 ప్రీపెయిడ్ ప్లాన్**

జియో రూ.189 ప్రీపెయిడ్ ప్లాన్ వాలిడిటీ కూడా 28 రోజులు. ఈ ప్లాన్ ద్వారా మొత్తం 2 జీబీ డేటా, మొత్తం 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అలాగే, ఈ ప్లాన్ అపరిమిత కాల్స్ ప్రయోజనాన్ని అందిస్తుంది. జియో టీవీ సబ్ స్క్రిప్షన్, జియోక్లౌడ్ వంటి అదనపు బెనిఫిట్స్ లభిస్తాయి.

**వీఐ రూ.189 ప్రీపెయిడ్ ప్లాన్**

వొడాఫోన్ ఐడియా రూ .189 ప్రీపెయిడ్ ప్లాన్ 26 రోజుల వాలిడిటీని అందిస్తుంది. ఇది మొత్తం 1 జిబి డేటా (రోజువారీ పరిమితి లేకుండా), మొత్తం 300 ఎస్ఎంఎస్‌లను అందిస్తుంది. ఈ ప్లాన్లో అన్లిమిటెడ్ కాల్స్, వీఐ మూవీస్ అండ్ టీవీ సబ్స్క్రిప్షన్ లభిస్తుంది.

**జియో రూ.199 ప్రీపెయిడ్ ప్లాన్**

జియో రూ.199 ప్రీపెయిడ్ ప్లాన్ వాలిడిటీ 18 రోజులు. రోజుకు 1.5 జీబీ డేటా, ఏ నెట్వర్క్‌కైనా అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. జియో టీవీ సబ్ స్క్రిప్షన్, జియోక్లౌడ్ వంటి అదనపు బెనిఫిట్స్ లభిస్తాయి.

**వీఐ రూ.189 ప్రీపెయిడ్ ప్లాన్**


వీఐ రూ .189 ప్రీపెయిడ్ ప్లాన్ 26 రోజుల వాలిడిటీని అందిస్తుంది. ఇది మొత్తం 1 జిబి డేటా (రోజువారీ పరిమితి లేకుండా), మొత్తం 300 ఎస్ఎంఎస్‌లను అందిస్తుంది. ఈ ప్లాన్లో అన్‌లిమిటెడ్ కాల్స్, వీఐ మూవీస్ అండ్ టీవీ సబ్స్క్రిప్షన్ లభిస్తుంది.

# తయారీలో భారత్ ముందడుగు



**న్యూఢిల్లీ:** తయారీ రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఎంతో ఆకర్షణీయంగా మార్చిందని ఎస్అండ్‌పీ గ్లోబల్ అధ్యయనం పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులు దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం కలిగిస్తాయని అభిప్రాయపడింది. ఈ మేరకు ఎస్అండ్‌పీ గ్లోబల్ రీసెర్చ్ అధ్యయన నివేదికను విడుదల చేసింది. అభివృద్ధి చెందుతున్న పరిణామాలు, వాణిజ్య సవాళ్లకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలు మారుతున్నందున.. ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకుని తన తయారీ వృద్ధిని వేగవంతం చేసుకోగలదని, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో మరింత బలంగా అనుసంధానం కాగలదని ఈ నివేదిక అంచనా వేసింది. స్థానికంగానే విడిభాగాల సమీకరణ, తుది మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ఉండడం, ప్రాంతీయ అనుసంధానత పెంచుకోవడం ద్వారా భారత్ తయారీ రంగం మరిన్ని అదనపు పెట్టుబడులను ఆకర్షించొచ్చని సూచించింది. భారత్ అత్యాధునిక టెక్నాలజీ సామర్థ్యాలను, తయారీ పోటీతత్వాన్ని పెంచుకోవడం ద్వారా తయారీలో అదనపు ఉపాధి అవకాశాలను కల్పించొచ్చని పేర్కొంది. సరఫరా వ్యవస్థ వైవిధ్యంలో భాగంగా మధ్యకాలం నుంచి దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం లభిస్తుందని వివరించింది. 2024-25లో భారత జీడీపీ వృద్ధి నిదానించినప్పటికీ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్నట్టు గుర్తు చేసింది. భారత వృద్ధిలో ఎగుమతులపై ఆధారపడడం మోస్తరుగానే ఉన్నట్టు తెలిపింది. ఈ సానుకూలత వల్లే అంతర్జాతీయ వాణిజ్యం, టారిఫ్ విధానాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న మార్పుల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని పేర్కొంది. భారత స్థూల జీడీపీలో తయారీ విలువ 17.2 శాతంగా ఉన్నట్టు తెలిపింది. ఇటీవలి తయారీ పీఎంఐ గణాంకాలు పటిష్టంగా ఉండడాన్ని ప్రస్తావించింది.

# అనుమతులు ఆలస్యం కారాదు: ఆర్థిక మంత్రి సీతారామన్



**న్యూఢిల్లీ:** నియంత్రణపరమైన అనుమతుల్లో జాప్యం అనిశ్చితికి దారితీయడంతోపాటు, వాణిజ్యపరమైన ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కఠినమైన పర్యవేక్షణ కొనసాగిస్తూనే వేగవంతమైన, పోటీకి హాని చేయని సులభ అనుమతులు అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. కాంపిటిషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 16వ వ్యవస్థాపక దినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతారామన్ పాల్గొని మాట్లాడారు. సమర్థతను పెంచే పోటీని ప్రోత్సహిస్తూ సరళీకరణ స్ఫూర్తిని కాపాడడంలో, ఆవిష్కరణలు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడంలో సీసీఐ కీలక సంస్థగా అవతరించినట్టు మంత్రి ప్రశంసించారు. ప్రభుత్వ విధానాలు, చట్టాలు, నియంత్రణలు సైతం అవరోధాలుగా మారి పోటీని ప్రభావితం చేయరాదన్నారు. నేటి వేగవంతమైన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నియంత్రపరమైన అనుమతుల్లో జాప్యం అనిశ్చితులకు దారితీస్తాయని, సకాలంలో వాణిజ్య కార్యకలాపాలకు అవరోధం కల్పిస్తాయని మంత్రి అభిప్రాయపడ్డారు. అంతిమంగా లావాదేవీల ప్రయోజనానికి నష్టం కలిగిస్తాయన్నారు. ''ఈ విషయం ప్రపంచవ్యాప్తంగా ప్రభావాన్ని చూపిస్తుంది. ఎందుకంటే వివిధ దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు నిర్వహిస్తున్నప్పుడు.. నియంత్రణ సంస్థల చురుకుదనం, సన్నద్ధతను ఇన్వెస్టర్లు గమనిస్తారు''అని మంత్రి పేర్కొన్నారు. న్యాయపోరాటం, పరిష్కారానికి పట్టే సమయం లేక నియంత్రణ సంస్థలు తక్కువ పారదర్శకంగా ఉండే పరిస్థితుల్లో చర్చలు సంక్లిష్టంగా మారే అవకాశముంటుందన్నారు. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం భారత్ చర్చలు నిర్వహిస్తున్న తరుణంలో మంత్రి చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. స్వేచ్ఛాయుత, పారదర్శక మార్కెట్ కేవలం ఆర్థిక అవసరాల కోసమే కాకుండా, ప్రజాస్వామికంగానూ అవసరమేనన్నారు. ఎగుమతులు, ఇంధన, పర్యావరణ సవాళ్ల మధ్య దేశీ వృద్ధి చోదకాలపై ఎక్కువగా ఆధారపడుతున్నప్పుడు నియంత్రణలు, స్వేచ్ఛ మధ్య సరైన సమతూకం అవసమని అభిప్రాయపడ్డారు.


# కలరా వ్యాక్సిన్ మూడో దశ విజయవంతం




హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాక్సిన్ల తయారీ సంస్థ భారత్ బయోటెక్ కలరా వ్యాక్సిన్ పరీక్షల్లో పురోగతి సాధించింది. 1800 మందిపై నిర్వహించిన మూడో దశ క్లినికల్ అధ్యయనంలో తమ ఓరల్ కలరా వ్యాక్సిన్ హిల్కోల్ విజయం సాధించందని, పెద్దలు, పిల్లలలో కలరాకు సంబంధించిన ఒగావా, ఇనాబా సెరోటైప్స్ రెండింటికీ వ్యతిరేకంగా పని చేసిందని భారత్ బయోటెక్ తెలిపింది. కలరా అనేది విబ్రియో కలరా అనే బ్యాక్టీరియా కలిగించే అతిసార వ్యాధి. కలుషితమైన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల ఇది సంక్రమిస్తుంది. ఏటా 28.6 లక్షల కేసులు నమోదవుతుండగా 95,000 మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాలు అంచనా వేశాయి. ఓరల్ కలరా వ్యాక్సిన్లకు ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 10 కోట్ల డోసుల డిమాండ్ ఉందని, కేవలం ఒక తయారీదారు మాత్రమే వాటిని సరఫరా చేస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా కొరత ఏర్పడిందన్నారు. హైదరాబాద్, భువనేశ్వర్‌లోని భారత్ బయోటెక్ కేంద్రాలు 20 కోట్ల డోసుల హిల్కోల్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కంపెనీ తెలిపింది.

ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని 18 ఏళ్లు పైబడిన పెద్దలు, 5 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలు, సంవత్సరం నుండి ఐదేళ్లలోపు చిన్నపిల్లలు మూడు గ్రూపులుగా విభజించి వ్యాక్సిన్ ప్రయోగించారు. అధ్యయన ఫలితాలు సైన్స్ డైరక్ట్ అనే వ్యాక్సిన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. హిల్‌కాల్ వ్యాక్సిన్ ఒగావా, ఇనాబా సెరోటైప్‌లకు వ్యతిరేకంగా విబ్రియోసిడల్ యాంటీబాడీలను 4 రెట్లు అధికంగా తయారు చేసింది.

ఈ అధ్యయన ఫలితాలు కఠినమైన పరిశోధన, సమగ్ర క్లినికల్ ట్రయల్స్, నమ్మదగిన క్లినికల్ డేటాతో వ్యాక్సిన్లను తీసుకొస్తున్న తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా పేర్కొన్నారు. సమర్థవంతమైన, అందుబాటు ధరల్లో వ్యాక్సిన్‌లను అందించడంలో తమ నిబద్ధత నిరంతరం కొనసాగుతుందన్నారు.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# పాక్ ఏజెంట్‌కు పెళ్లి ప్రపోజల్ చేసిన యూట్యూబర్ జ్యోతి!

## పాక్ ఐఎస్ఐకి దేశ రహస్యాలు చేరవేసిన జ్యోతి మల్హోత్రా

### ఐఎస్ఐ ఏజెంట్ అలీ హసన్‌తో నిత్యం సంప్రదింపులు

### "నన్ను పెళ్లి చేసుకో" అంటూ ఏజెంట్‌కు వాట్సాప్ సందేశాలు

### భారత సైనిక సమాచారం కూడా పంచుకున్నట్లు గుర్తింపు

### జ్యోతి ఖాతాలోకి దుబాయ్ నుంచి అక్రమ నగదు బదిలీ



**మహా :** దేశ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన రహస్య సమాచారాన్ని పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐకి చేరవేస్తున్నారన్న తీవ్ర ఆరోపణలపై అరెస్టయిన జ్యోతి మల్హోత్రా కేసులో దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలు జరుపుతున్న విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగుచూస్తూ సంచలనం సృష్టిస్తోంది. గత వారం అదుపులోకి తీసుకున్న జ్యోతి మల్హోత్రాను అధికారులు లోతుగా విచారిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ ఏజెంట్ అలీ హసన్‌తో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. వీరిద్దరి మధ్య జరిగిన వాట్సాప్ సంభాషణలను పరిశీలించగా, పలు ఆసక్తికరమైన విషయాలు బయటపడ్డాయి.

జ్యోతి మల్హోత్రా, ఐఎస్ఐ ఏజెంట్ అలీ హసన్ మధ్య జరిగిన వాట్సాప్ చాటింగ్‌లో భావోద్వేగపూరిత సంభాషణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ చాటింగ్‌లో, "నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకో" అని జ్యోతి మల్హోత్రా అలీ హసన్‌ను కోరినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. అంతేకాకుండా, భారత సైన్యానికి సంబంధించిన కొన్ని కీలక వివరాలను కూడా జ్యోతి అతనికి పంపినట్లు తేలింది. వీరి సంభాషణల్లో కొన్ని రహస్య కోడ్ భాషలో ఉండగా, అవి గూఢచర్య కార్యకలాపాలకు సంబంధించినవేనని అధికారులు నిర్ధారించారు. జ్యోతి మల్హోత్రా ఆర్థిక లావాదేవీలపై కూడా దర్యాప్తు సంస్థలు దృష్టిసారించాయి. ఆమెకు నాలుగు బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, వాటిలో ఒక ఖాతాకు దుబాయ్ నుంచి డబ్బులు జమ అయినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ ఖాతాలన్నింటినీ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి, ఎందుకు వచ్చాయనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, దేశ భద్రతా వ్యవస్థలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. జ్యోతి మల్హోత్రా అరెస్టు అనంతరం, భారత సైనిక రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్నారనే ఆరోపణలతో దేశవ్యాప్తంగా మరో పది మందిని భద్రతా సంస్థలు అదుపులోకి తీసుకున్నాయి. వీరు ప్రధానంగా హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారని సమాచారం. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే దానిపై దర్యాప్తు కొనసాగుతోంది.



# బెంగళూరులో కలకలం

- పదేళ్ల బాలిక దారుణ హత్య
- సూట్‌కేసులో కుక్కిన మృతదేహం లభ్యం
- చందాపుర రైల్వే ట్రాక్ వద్ద వెలుగులోకి
- హత్య చేసి రైలు నుంచి విసిరేశారని పోలీసుల అనుమానం

**మహా :** బెంగళూరు నగర శివార్లలో బుధవారం అత్యంత దారుణమైన సంఘటన ఒకటి వెలుగు చూసింది. సుమారు పదేళ్ల వయసున్న ఒక బాలిక మృతదేహం సూట్‌కేసులో లభ్యం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ అమానవీయ ఘటన బెంగళూరు వాసులను ఉలిక్కిపడేలా చేసింది. వివరాల్లోకి వెళితే, అనేకల్ తాలూకా పరిధిలోని చందాపుర ప్రాంతంలో రైల్వే ట్రాక్ సమీపంలో ఈ సూట్‌కేసును కొందరు బాటసారులు గుర్తించారు. అనుమానాస్పదంగా ఉన్న ఆ సూట్‌కేసును చూసి వారు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దీంతో, ఆ ప్రాంత పరిధిలోని సూర్యానగర్ పోలీస్ స్టేషన్ అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో చిన్నారి మృతదేహం ఉండటంతో వారు నివ్వెరపోయారు. బాలికను వేరొక చోట హత్య చేసి, ఆపై మృతదేహాన్ని సూట్‌కేసులో కుక్కి, ప్రయాణిస్తున్న రైలు నుంచి ఇక్కడ విసిరేసి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్ ఎంపీ

# నాన్సీ మేస్ సంచలనం

## తన నగ్న చిత్రాన్ని ప్రదర్శించి, మాజీ ప్రియుడిపై తీవ్ర ఆరోపణలు



**మహా :** అమెరికా కాంగ్రెస్‌లో అసాధారణ ఘటన చోటుచేసుకుంది. రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా చట్టసభ్యురాలు నాన్సీ మేస్, హౌస్ ఓవర్‌సైట్ కమిటీ విచారణలో తన నగ్న చిత్రాన్ని ప్రదర్శించి తీవ్ర కలకలం రేపారు. తన మాజీ ప్రియుడు పాట్రిక్ బ్రయంట్ తన అనుమతి లేకుండా రహస్యంగా ఈ చిత్రాన్ని చిత్రీకరించాడని ఆమె ఆరోపించారు. వీడియో వాయరిజం (రహస్యంగా వీడియోలు తీయడం)పై కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఆమె ఈ చర్యకు పాల్పడ్డారు. మన నగ్న శరీరాన్ని ఎవరూ రహస్య కెమెరాలతో చిత్రీకరించకుండా నిద్రపోయే హక్కు మనకుందని, ఈ విషయంలో బాధితురాలిగా మాట్లాడుతున్నానని నాన్సీ మేస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తన నగ్నరూపం ఉన్న బ్లాక్ అండ్ వైట్ ఫొటోను ఆమె కమిటీకి చూపారు. తనను చిత్రీకరించిన విషయం తనకు తెలియదని, తాను అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. పాట్రిక్ బ్రయంట్ తనను రహస్యంగా చిత్రీకరించడమే కాకుండా, అత్యాచారం, లైంగిక వేధింపులు వంటి తీవ్ర నేరాలకు పాల్పడ్డాడని కూడా మేస్ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను బ్రయంట్ తీవ్రంగా ఖండించారు. తనపై నిరాధారమైన, దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని, తాను ఎప్పుడూ ఎవరిపైనా అత్యాచారం చేయలేదని, రహస్య కెమెరాలు పెట్టలేదని పేర్కొన్నారు. చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవడానికి మేస్ కాంగ్రెస్ ప్రత్యేకాధికారాలను వాడుకుంటున్నారని బ్రయంట్ ఆరోపించారు. మేస్ గతంలోనూ బ్రయంట్‌పై అత్యాచారం, వాయరిజం వంటి తీవ్ర ఆరోపణలు చేశారు. బ్రయంట్ పరికరంలో వేలాది అభ్యంతరకర చిత్రాలు, వీడియోలు కనుగొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం, మేస్ ఆరోపణలపై సౌత్ కరోలినా రాష్ట్ర చట్టసభ విభాగం (పోలీసులు) దర్యాప్తు చేస్తోంది. ఈ వ్యవహారం అమెరికా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది, వ్యక్తిగత గోప్యత, లైంగిక వేధింపులపై చర్చను మరింత తీవ్రతరం చేసింది.


## పూజా ఖేడ్కర్ హంతకురాలో,

# తీవ్రవాదో కాదు: సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** మాజీ ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేడ్కర్‌కు బెయిల్ మంజూరైంది. నకిలీ సర్టిఫికెట్ కేసులో బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు.. పూజ హంతకురాలో, తీవ్రవాదో కాదంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మల ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కేసు తీవ్రత, వాస్తవాలు, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసి ఉండాల్సిందంటూ సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

ఇప్పుడు పూజ అన్నీ కోల్పోయింది.. ఎక్కడా ఆమెకు ఉద్యోగం దొరికే అవకాశం కూడా లేదన్న ధర్మాసనం.. ఈ కేసు దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని సూచించింది. కాగా, నకిలీ సర్టిఫికెట్లతో ఐఏఎస్‌కు ఎంపికైన పూజ ఖేడ్కర్‌ను శిక్షణ నుంచి యూపీఎస్సీ తొలగించిన సంగతి తెలిసిందే. ఐఏఎస్ రూల్స్ 1954 ప్రకారం ఆమెపై చర్యలు తీసుకున్నట్లు అధికార ఉత్తర్వుల్లో పేర్కొంది. పుణెలో ఐఏఎస్ ప్రొబేషనరీ సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఖేడ్కర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ట్రైనింగ్ సమయంలో అధికారిక ఐఏఎస్ నెంబర్ ప్లేట్ కలిగిన కారు, కార్యాలయం వినియోగించడంతో గత ఏడాది ఆమెపై పుణె కలెక్టర్ మహారాష్ట్ర సీఎస్‌కు లేఖ రాశారు. దీంతో ఆమెపై బదిలీ వేటు పడింది. సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక అయ్యేందుకు ఓబీసీ, వికలాంగుల కోటాలో నకిలీ ధృవీకరణ పత్రాలు సర్పించినట్లు సైతం తేలింది. అంతేగాక నిబంధనలకు మించి సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసినట్లు తెలిసింది. దీంతో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ... ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది. నకిలీ పత్రాలతో పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు గుర్తించిన యూపీఎస్సీ దానిపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదు చేయడంతో పాటు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది.



# ధూళి తుపానుతో ఢిల్లీ అతలాకుతలం.. అంధకారం!

**న్యూఢిల్లీ:** భారీ తుపాను ధాటికి దేశ రాజధాని అతలాకుతలం అయ్యింది. బుధవారం సాయంత్రం నుంచి ధూళి, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. నిన్నమొన్నటి దాకా 40 డిగ్రీల ఉష్ణోగ్రలతో.. తీవ్ర ఉక్కపోతతో రాజధాని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే బుధవారం సాయంత్రం వాతావరణం చల్లబడిందని అనుకునేలోపే.. ధూళి తుపానుతో ఢిల్లీలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఆ ధాటికి ఢిల్లీ, నోయిడాల్లో చాలా చోట్ల చెట్లు, హోర్డింగులు, కరెంట్ పోల్స్ నేలకొరిగాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్డుపైనే చెట్లు, హోర్డింగ్స్ పడిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆస్తి, ప్రాణ నష్టం వివరాలు రేపటికి తెలిసే అవకాశం ఉంది. మరోవైపు ప్రతికూల వాతావరణం కారణంగా విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే.. ఢిల్లీతో పాటు హర్యానా, యూపీ రాష్ట్రాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఢిల్లీకి వర్షాలు ఉండడంతో.. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. సోషల్ మీడియాలో తుపాను బీభత్సానికి సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.





కేన్స్ 2025లో



# మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ


## 'ఎం4ఎం' స్క్రీనింగ్, రెడ్ కార్పెట్‌పై దక్కిన గౌరవం

### ప్రపంచ ప్రీమియర్‌తో చరిత్ర సృష్టించిన 'ఎం4ఎం'
### తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత
### మోహన్ వడ్లపట్ల, జో శర్మ రెడ్ కార్పెట్‌పై మెరిశారు
### అభినందనలు తెలిపిన సినీ దిగ్గజాలు

**మహా :** 2025 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఓ తెలుగు సినిమా మన ఘనతను ప్రపంచానికి చాటిచెప్పింది. మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ 'ఎం4ఎం' (ఎం4ఎం మోటివ్ ఫర్ మర్డర్). కేన్స్‌లోని ప్రెస్టీజియస్ పలైస్ సీ థియేటర్‌లో 'ఎం4ఎం' మూవీ రెడ్ కార్పెట్ స్క్రీనింగ్ జరిగింది. ఈ వేడుకకు అంతర్జాతీయ ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలుగు చిత్రసీమ తరపున దర్శకుడు మోహన్ వడ్లపట్లతో పాటు అమెరికాకు చెందిన నటి జో శర్మ గౌరవంగా రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు హర్షధ్వానాలు చేయడంతో పాటు, విమర్శకులు, సినీ అభిమానుల నుంచి ప్రశంసలు లభించాయి. ఇది తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత. ఇటీవల అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందుతున్న జో శర్మ, ఈ ఈవెంట్‌లో దుబాయ్, ఢిల్లీలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు ధరించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె ఫ్యాషన్ సెన్స్, నటనా ప్రతిభకు అక్కడి మీడియా ప్రశంసలు కురిపించింది. మోహన్ మీడియా క్రియేషన్స్, మ్యాక్‌విన్ గ్రూప్ యూఎస్‌ఏ సంయుక్తంగా నిర్మించిన ఎం4ఎం, కేన్స్ 2025లో ప్రదర్శించిన ఏకైక తెలుగు చిత్రం. ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథ అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథన బలంతో పాటు సినిమాటిక్ ప్రెజెంటేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ సహా ప్రపంచ సినీ పరిశ్రమ నుండి పలువురు ప్రముఖులు హాజరై చిత్రానికి అభినందనలు తెలిపారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాకు కేన్స్‌లో ఊరిస్తున్న ఈ అరుదైన గౌరవం, ఎం4ఎం మూవీకి దక్కడంతో ఈ ప్రీమియర్ తెలుగు చలనచిత్ర చరిత్రలో గొప్ప ఘట్టంగా నిలిచింది. టాలీవుడ్ నిర్మాతగా మంచి గుర్తింపు ఉన్న మోహన్ వడ్లపట్ల, ఈ చిత్రంతో దర్శకుడిగా ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు పొందారు. జో శర్మ అభినయం ప్రపంచ స్థాయిలో ప్రశంసలందుకుంది. త్వరలో ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. భారతీయ ప్రాంతీయ సినిమాకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన సినిమాగా ఎం4ఎం విడుదలకు ముందే అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకుంటోంది.

# వార్-2లో కియారా లుక్..

## ఆ ట్వీట్ డిలీట్ చేసిన ఆర్జీవీ!



యంగ్ టైగర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం వార్2. ఈ మూవీలో గేమ్ ఛేంజర్ భామ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించింది. ఈ ఫుల్ యాక్షన్ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. అయితే ఈనెల 20న ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో హీరోయిన్ కియారా బికినీలో కనిపించి అభిమానులకు షాకిచ్చింది. ఆ హీరోయిన్‌ను అలా చూసిన నెటిజన్స్ సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేశారు.

అయితే ఈ టీజర్ చూసిన టాలీవుడ్ సంచలన డైరెక్టర్ రాం గోపాల్ వర్మ సైతం టీజర్ చూసి ఓ పోస్ట్ పెట్టారు. అందులో కియారా అద్వానీ బికినీ డ్రెస్‌ను ఉద్దేశించి పోస్ట్ చేయడంతో అది కాస్తా వివాదానికి దారితీసింది. ఆర్జీవీ పోస్ట్ చూసిన నెటిజన్స్ చెత్త పోస్ట్ అంటూ రాం గోపాల్ వర్మపై విమర్శలు చేశారు. రామ్ గోపాల్ వర్మ భాయ్, ఏదైనా పోస్ట్ చేసే ముందు కాస్తా ఆలోచించండి.. అప్పుడు మీరు ఇలాంటివి పోస్ట్ చేయరంటూ ఓ నెటిజన్ సలహా ఇచ్చారు.

తన ట్వీట్‌పై పెద్దఎత్తున విమర్శలు రావడంతో ఆర్జీవీ తన పోస్ట్‌ను సోషల్ మీడియాలో తొలగించాడు. కియారా అభిమానులు, నెటిజన్స్ నుంచి సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత రావడంతో పోస్ట్ డిలీట్ చేశాడు. కాగా.. వార్ 2 లో హృతిక్ రోషన్ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధిలావాల్ పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీ ద్వారా జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంలో విలన్‌గా నటించారు. ఈ సినిమాను యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో ఆదిత్య చోప్రా నిర్మించారు. ఈ మూవీ ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# క్రీడా వార్తలు | SPORTS NEWS

# ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం..

## ప్లే ఆఫ్స్‌కు చేరిన ముంబై



ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ (మే 21) జరిగిన కీలక మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ముంబై ఇండియన్స్ ఘన విజయం సాధించింది. తద్వారా ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకోగా.. ఢిల్లీ మరో మ్యాచ్ మిగిలుండగానే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్ ఇదివరకే ప్లే ఆఫ్స్ బెర్త్‌లు ఖరారు చేసుకున్న విషయం తెలిసిందే. ఢిల్లీతో మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. తొలి 18 ఓవర్లు పరుగులు సాధించేందుకు ఇబ్బంది పడిన ముంబై.. ఆఖరి రెండు ఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగింది. ఈ రెండు ఓవర్లలో సూర్యకుమార్ యాదవ్ (43 బంతుల్లో 73 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్సర్లు), నమన్ ధిర్ (8 బంతుల్లో 24 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్సర్లు) విధ్వంసం సృష్టించారు.

ముకేశ్ కుమార్, చమీరా వేసిన ఈ ఓవర్లలో ఏకంగా 48 పరుగులు పిండుకున్నారు. ముంబై ఇన్నింగ్స్‌లో రికెల్టన్ 25, రోహిత్ శర్మ 5, విల్ జాక్స్ 21, తిలక్ వర్మ 27, హార్దిక్ పాండ్యా 3 పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ 2, దుష్మంత చమీరా, ముస్తాఫిజుర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం 181 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఢిల్లీ.. ఆది నుంచే వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ ఓటమి దిశగా సాగింది. ఆ జట్టు 18.2 ఓవర్లలో 121 పరుగులకు ఆలౌటై 59 పరుగుల తేడాతో పరాజయంపాలైంది. ఈ మ్యాచ్‌లో ముంబై బౌలర్లు మూకుమ్మడిగా సత్తా చాటారు. సాంట్నర్, బుమ్రా చెరో 3 వికెట్లు పడగొట్టగా.. బౌల్ట్, చాహర్, జాక్స్, కర్ణ్ శర్మ తలో వికెట్ తీశారు. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో సమీర్ రిజ్వీ (39) టాప్ స్కోరర్ కాగా.. విప్రాజ్ నిగమ్ (20), అశుతోష్ శర్మ (18), కేఎల్ రాహుల్ (11) రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

# చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్



సంజూ శాంసన్ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున 4000 పరుగుల మార్కును తాకిన తొలి ప్లేయర్‌గా రికార్డుల్లోకెక్కాడు. 2013లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన సంజూ ఈ ఫ్రాంచైజీ తరపున 148 మ్యాచ్‌లు ఆడి 141.24 స్ట్రయిక్‌రేట్‌తో 4027 పరుగులు చేశాడు. సంజూ తర్వాత జోస్ బట్లర్ (3055), అజింక్య రహానే (2810), షేన్ వాట్సన్ (2372) రాజస్థాన్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లుగా ఉన్నారు. ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న (మే 20) సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో 31 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 41 పరుగులు చేసిన సంజూ ఈ ఘనత సాధించాడు. మధ్యలో రెండు సీజన్లు (2016, 2017) మినహాయించి ఐపీఎల్ కెరీర్ మొత్తం రాజస్థాన్‌కే ఆడిన సంజూ ఇప్పటివరకు 176 మ్యాచ్‌లు ఆడి 139.05 స్ట్రయిక్‌రేట్‌తో 4704 పరుగులు చేశాడు. ఇందులో 26 హాఫ్ సెంచరీలు, 3 సెంచరీలు ఉన్నాయి.

2016, 2017 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్‌పై వేటు పడటంతో ఆ రెండు సీజన్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన సంజూ, ఆ ఫ్రాంచైజీ తరపున 28 మ్యాచ్‌లు ఆడి ఓ శతకం సాయంతో 677 పరుగులు చేశాడు. 2021 సీజన్‌లో రాజస్థాన్ కెప్టెన్‌గా నియమితుడైన సంజూ ఐదు సీజన్లలో ఆ జట్టుకు సారధిగా వ్యవహరించాడు. ఈ సీజన్‌లో సంజూ గాయం కారణంగా చాలా మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో అతని స్థానంలో రియాన్ పరాగ్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించాడు. మొత్తంగా ఈ సీజన్‌లో రాజస్థాన్ పేలవ ప్రదర్శన కనబర్చి లీగ్ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన ఈ జట్టు కేవలం నాలుగే విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది. నిన్న సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ ఊరట పొందే విజయం సాధించి సీజన్‌ను ముగించింది.

నిన్నటి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబె (39) ఓ మోస్తరు స్కోర్లు చేసి సీఎస్‌కేకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. రాయల్స్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్, యుద్ధ్‌వీర్ సింగ్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. తుషార్ దేశ్‌పాండే, హసరంగ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం నామమాత్రపు లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్..యశస్వి జైస్వాల్ (36), వైభవ్ సూర్యవంశీ (57), సంజూ శాంసన్ (41), ధృవ్ జురెల్ (31 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో 17.1 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.

# సెంచరీ పూర్తి చేసిన కుల్దీప్ యాదవ్



ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ (మే 21) జరుగుతున్న అత్యంత కీలకమైన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతున్నాయి (ముంబైలో). ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఢిల్లీ ముంబై ఇండియన్స్‌ను కట్టడి చేసింది. 9 ఓవర్లు ముగిసే సమయానికి ముంబై 3 వికెట్లు కోల్పోయి 73 పరుగులు మాత్రమే చేసింది. రికెల్టన్ (25), రోహిత్ శర్మ (5), విల్ జాక్స్ (21) ఔట్ కాగా.. సూర్యకుమార్ యాదవ్ (13), తిలక్ వర్మ (7) క్రీజ్‌లో ఉన్నారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్, ముస్తాఫిజుర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీశారు.

**కుల్దీప్ సెంచరీ**

ఈ మ్యాచ్‌లో రికెల్టన్ వికెట్ తీయడంతో కుల్దీప్ ఐపీఎల్‌లో 100 వికెట్లు పూర్తి చేశాడు. ఈ ఘనతను కుల్దీప్ 97 మ్యాచ్‌ల్లో సాధించాడు. తద్వారా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 100 వికెట్లు పూర్తి చేసిన టాప్5 స్పిన్నర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 100 వికెట్లు తీసిన స్పిన్నర్లుగా అమిత్ మిశ్రా, రషీద్ ఖాన్, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. వీరు ముగ్గురు 83 మ్యాచ్‌ల్లో ఈ మైలురాయిని తాకారు. ఈ జాబితాలో చహల్ (84 మ్యాచ్‌లు), సునీల్ నరైన్ (86) రెండు, మూడు స్థానాల్లో ఉండగా.. కుల్దీప్ నాలుగో స్థానంలో నిలిచాడు.

**ప్లే ఆఫ్స్ సమీకరణలు ఇలా..**

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే మూడు ప్లే ఆఫ్స్ బెర్త్‌లు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్) ఖరారయ్యాయి. మిగిలిన ఏకైక బెర్త్ కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఇరు జట్లు తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నా, వీరి ప్లే ఆఫ్స్ భవితవ్యం ఇవాల్టి మ్యాచ్‌తో దాదాపుగా డిసైడైపోతుంది.ఈ మ్యాచ్‌లో ముంబై గెలిస్తే ఇంకో మ్యాచ్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ అప్పుడే ఖరారు కాదు. ఆ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై (మే 24) కూడా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారవుతుంది. ఒకవేళ ఢిల్లీ.. ముంబైపై గెలిచి, పంజాబ్ చేతిలో ఓడినా ప్లే ఆఫ్స్ బెర్త్‌పై సందిగ్ధత కొనసాగుతుంది. మే 26న జరిగే మ్యాచ్‌లో పంజాబ్‌పై గెలిస్తే ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ముంబై ఆ మ్యాచ్‌లో కూడా ఓడితే లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది. ఢిల్లీ ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com